


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

ఖమ్మం

సోమవారం 20-5-2024

పేజీలు :8




# అభివృద్ధిని చేతల్లో చూపిస్తా...!

- మాటలు చెప్పడం నాకు తెలీదు
- మీ ఇంటి పెద్ద కొడుకుగా ఉండి... మీ కష్ట సుఖాలను పంచుకుంటా..!
- రాజకీయ పార్టీలకతీతంగా లబ్ధి చేకూరుస్తా
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే నా లక్ష్యం
- ప్రజల చెంతకే.. మీ శీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేట

ఖమ్మం రూరల్ మే 19 ప్రజా జ్యోతి. ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా తాను ఉంటానని.. మాటలు చెప్పడం కాదని.. అభివృద్ధి అంటే ఏంటో చేతల్లో చేసి చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి, పల్లెగూడెం, పోలేపల్లి, గోళ్ళపాడు, తీర్థాల , మద్దివారి గూడెం, పోలిశెట్టి గూడెం తదితర గ్రామాల్లో మీ చెంతకే శీనన్న కార్యక్రమం పేరుతో పర్యటించారు. తొలుత రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి దేవాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో పర్యటించారు.

**మంత్రి దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యల్లో కొన్ని..**

రెడ్డిపల్లి..: గుట్టపై ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి.

కొత్తగా కరెంట్ స్తంభాలు వేయాలి.

కాలనీలో సీసీ రోడ్లు పోయాలి.

- పల్లెగూడెం: బుడగ జంగాలకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలి.
- డ్రెయినేజీ సమస్య లేకుండా చూడాలి.
- పోలేపల్లి, గోళ్లపాడు..: వీధుల్లో సీసీ రోడ్లు పోయాలి.
- పక్కా ఇల్లు లేని వారికి.. ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలి.

**నేనెప్పుడూ ప్రజలతోనే ఉంటా..**

తాను ప్రజల మనిషినని.. ఎప్పుడూ జనంతోనే మమేకమవుతూ ఉంటానని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. వరుసగా అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు రావడం వల్ల అన్ని గ్రామాల పర్యటన చేపట్టడం ఆలస్యమైందని అన్నారు. కోడ్ ముగిశాక పల్లెల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. పార్టీలకతీతంగా పేదలకు లబ్ధి కలిగేలా చూస్తామని అన్నారు. ప్రజల దీవెనలతోనే పాలేరు ఎమ్మెల్యే గా గెలిచానని, రాష్ట్ర మంత్రి అయ్యానని అన్నారు. శీనన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ.. అండగా నిలుస్తానని అభయమిచ్చారు. తన దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, రామ్మూర్తి నాయక్, శ్రీనివాస రావు, భుజంగ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కూర్మా రావు, మద్ది కిషోర్ రెడ్డి, విజయ్ రెడ్డి, సురేష్ నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటన ను విజయవంతం చేయాలి

- రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కేటీఆర్ ప్రచారం
- సేవ చేయాలని వచ్చిన రాకేష్ రెడ్డి ని ఆశీర్వదించాలి
- బీఆర్ఎస్ ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి.:** ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, నిర్వహించనున్న ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని లోక్ సభలో పార్టీ నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ కార్యకర్తలను, నాయకులను, పట్టభద్రులను కోరారు. ఉదయం 10 గంటలకు ఇల్లందు నియోజకవర్గంలో పర్యటించి, సింగరేణి జేకే గ్రౌండ్స్ లో జరిగే పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెం క్లబ్ లో జరిగే నియోజకవర్గ పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, పట్టభద్రుల నుద్దేశించి మాట్లాడతారని చెప్పారు. తర్వాత సాయంత్రం 4 గంటలకు ఖమ్మం ఎస్బిఐటి కాలేజ్ లో జరిగే ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించిన పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, దిశా నిర్దేశం చేస్తారని నామ నాగేశ్వరరావు తెలిపారు. బ్యాలెట్ పేపర్ లోని మూడో నెంబర్ క్రమ సంఖ్య లో రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని నామ గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఉన్నత విద్యా వంతుడు రాకేష్ రెడ్డి అన్నారు. సేవ చేయాలనే ఉన్నత ఆశయంతో రాజకీయాల్లో కి వచ్చిన రాకేష్ రెడ్డిని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. యువతలో, విద్యావంతుల్లో మంచి పట్టు ఉండడంతో కేసీఆర్ రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని చెప్పారు. ప్రజా సేవ కోసం ఎంతో ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన్ని గెలిపించి, చట్ట సభల్లో కొట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. ఎంతో కష్ట పడి చదువుకుని పైకి వచ్చిన ఆయనకి పేదింటి కష్టాలు తెలుసన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, అన్ని రంగాల్లో ని పట్టభద్రుల సమస్యలు తెలుసని నామ పేర్కొన్నారు.




4 లో


# రామయ్యా.. నేనున్నానయ్యా

- సమస్య విన్నవించిన పద్మశ్రీ దరిపల్లికి.. మంత్రి పొంగులేటి అభయం

**ఖమ్మం రూరల్ మే 19 ప్రజా జ్యోతి.:** "సారూ.. మా ఫంక్షన్ హాల్ అనుమతి విషయంలో మున్సిపల్ ఆఫీసోళ్ళు బాగా ఆలస్యం చేస్తన్నరు. మీరే చూడాలి.." అంటూ పద్మశ్రీ దరిపల్లి రామయ్య రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి


4 లో


# ఘనంగా సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభం



- కదం తొక్కిన రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు
- వర్గ దోపిడి ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారు
- కేరళ మాజీమంత్రి శైలజ టీచర్
- ప్రజా సమస్యల పరిష్కారాలకు వేదికలుగా కమ్యూనిస్టు కార్యాలయాలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

# సుందరయ్య 39వ వర్ధంతి సభ



### పేదలకు భూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టులది

**పెనుబల్లి, మే 19 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం వియం బంజర కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నందు సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు ఆధ్వర్యంలో పెనుబల్లి మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా చలమాల విఠల్రావు మాట్లాడుతూ పెనుబల్లి మండలంలో 5000 ఎకరాలకు పోడు భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత సిపిఎం పార్టీ దేనని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు అన్నారు. నైజాం నవాబ్ కి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని సాగించి వేలాది గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర సుందరయ్యది అన్నారు. పెనుబల్లి మండలం లో 15 గ్రామాల్లో ప్రజలను సమీకరించి పోడు చేయించి పట్టాలిప్పించిన ఘనత ఎర్రజెండా దినన్నారు. ప్రజలకు వైద్యం విద్యా అందించాల్సిన పాలకులు పట్టించుకోకపోవడం వలన పేదలు మరింత సంక్షోభంలో పడి కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పేదల అభ్యుదయ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్న వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వంగా గిరిజాపతి, తాండ్ర రాజేశ్వరరావు, చలమాల నరసింహారావు, చిరంజీవి, కండే సత్యం, నాగమణి, రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వస్త్రాలు , పండ్లు పంపిణీ

**ఖమ్మం మే 19 ప్రజా జ్యోతి.:** ఖమ్మం జిల్లా ఎస్సీ , ఎస్టీ , బీసీ మైనార్టీ మహాసేన జిల్లా అధ్యక్షులు పెళ్లిరోజు సందర్భంగా అమ్మ ట్రస్ట్ మంద సంజీవరావు నిరీక్షణ ఆధ్వర్యంలో వృద్ధులకు బట్టలు , పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది . అలాగే రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో క్రీస్తు కృప ప్రార్థన మందిరలో ప్రత్యేక ప్రార్థన కూడికను ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా దైవజనులకు కూడికకు హాజరైన ప్రభు బిడ్డలు వారిని ఆశీర్వదించి ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో వాక్య పరిచర్యకు ముఖ్య ప్రసంగీకులు తిమోతి గాస్పాలిటీ మినిస్ట్రీ వ్యవస్థాపకులు మరియు ఖమ్మం జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు ఎం.తిమోతి , వాక్యమును బోధించడం జరిగినది . రఘునాథపాలెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎల్.జయరాజు, మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన బీసీ సెల్ అధ్యక్షుడు బండారు ప్రభాకర్ , ఖమ్మం టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారపాక పృథ్వి , క్రీస్తు కృప ప్రార్థన మందిర సంఘ సభ్యులు ఇరుకు సుశేషం, మంద ప్రభాకర్ మంద శేషయ్య , యాతాకుల కోటేశ్వరరావు, సులుముల విజయ్, మంద చంటి , కీర్తన, పూజ, ఎస్తేర్, లక్ష్మి వాణి, సుహాసిని మరియు యవనస్తులు వివేకు.అరవింద్, రుచిత, బ్లేస్సి, నవదీప్, అర్చిత్ పాల్గొన్నారు.

## సొంత పార్టీలోనే తీవ్ర అవమానాలు,వర్గపోరు.

- మదన్ లాల్ ను సస్పెండ్ చేయాలి.
- గిరిబాబు నియామకం సమంజసమే.
- ఎంపీపీ మాలోత్ శకుంతల.

**కారేపల్లి, మే19, ప్రజా జ్యోతి:** వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్ లాల్ వైఖరితో బిఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని సింగరేణి మండలం ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ అన్నారు. ఆదివారం సింగరేణి మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభివృద్ధి చెందాలంటే మదన్లాన్ ను సస్పెండ్ చేయడం ఒకటే మార్గం అని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే మాపై కావాలని కక్షగట్టి ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన లాకావత్ గిరిబాబు నియామకం సరైనదేనని, గతంలో ఇతర పార్టీలలో పనిచేసిన అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కోసం కృషి చేశారని అదే పంథాలో లాకావత్ గిరిబాబు సైతం బిఆర్ఎస్ అభివృద్ధి కోసం కృషి చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. లాకావత్ గిరిబాబును గుర్తించిన బిఆర్ఎస్ అధిష్టానం ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా నియమించింది అన్నారు. ఈ విషయంలో అనవసరంగా మదన్లాల్ వర్గీయులు రాద్ధాంతం చేస్తూ ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ పై విష ప్రచారం చేయడం తగదన్నారు. సమస్య ఉంటే పార్టీలో అంతర్గతంగా చర్చించుకోవాలని, అవసరమైతే అధినాయకత్వానికి ఫిర్యాదు చేసుకోవాల్సింది పోయి నిత్యం తన వర్గీయులతో సామాజిక మాధ్యమాల్లో జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ రావు పై తప్పుడు ప్రచార నిర్వహిస్తూ పార్టీ పరువును దిగజార్చుతున్నారన్నారు. వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్లాల్ వైఖరితో మొదటి నుంచి పార్టీకి తీవ్ర నష్ట వాటిల్లుతుందన్నారు. 2014లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దయతో శాసనసభ్యుడిగా గెలిచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వెన్నుపోటు పొడిచి బిఆర్ఎస్ లో చేరారు అన్నారు. ఆ తర్వాత పార్టీ టికెట్ ఇచ్చిన ప్రజా వ్యతిరేకతతో ఓడిపోయారని, మరల 2023 ఎన్నికలలో తప్పుడు నివేదికలతో రాముల నాయక్ కు రావాల్సిన టికెట్ను మదన్లాల్ పొందారన్నారు. అయినా పార్టీ,



రాములు నాయక్ ఆదేశాలతో నిస్వార్ధంగా మదన్ లాల్ గెలుపు కోసం పనిచేసినా, తీవ్రమైన అవమానాలు ఎదుర్కొన్నామని ప్రతిసారి ఇదే విధమైన పద్ధతిని అవలంబిస్తూ ఇబ్బందులకు గురిచేశారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తన వర్గాన్ని సృష్టించుకుని పార్టీని నాశనం చేసే దిశగానే పనిచేస్తున్నాడన్నారు. ఎంపీ ఎన్నికలలో అభ్యర్థి నామా నాగేశ్వరరావును తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని, డబ్బులు సైతం నిరుపయోగం చేశారని దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయి అన్నారు. రాములు నాయక్ ఇండిపెండెంట్గా గెలిచి బిఆర్ఎస్ లో చేరిన ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలలో పార్టీ ఆదేశాలతో మదన్ లాల్ వ్యక్తులకే పదవులు, ప్రజా ప్రతినిధులుగా పోటీ చేసేందుకు టికెట్లు సైతం ఇచ్చారన్నారు. అయినా కావాలని సొంత పార్టీ వ్యక్తులపై తన అనుచరులతో విష ప్రచారం నిర్వహిస్తూ నిరంతరం మానసిక ఇబ్బందులు గురిచేస్తున్నాడన్నారు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికలలో సింగరేణి మండలంలో జరిగిన పరిణామాలపై నామ నాగేశ్వరరావు ఆఫీసులోనే చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఇలాంటి పద్ధతితోనే ప్రజలు ఓడించారని ఇదేవిధంగా ఉంటే పార్టీ సైతం పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని అందర్నీ కలుపుకొని పార్టీ అభివృద్ధి దిశగా పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, మాజీ సర్పంచులు మాలోత్ కిషోర్, ఆంగోత్ మత్రు, బానోత్ కుమార్, ఉద్యమకారుడు జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.



## కోటమైసమ్మ దేవాలయానికి బెంచీలు వితరణ.

**కారేపల్లి, మే19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలోవేంచేసిఉన్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం నకు ఇల్లందు మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్లు దమ్మలపాటి వెంకటేశ్వర్లు, (డివి సార్), యాదగిరి రాంబాబు, అరవపల్లి రాధాకృష్ణ లు ఆదివారం ఐదు బెంచీలను వితరణ గా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట మైసమ్మ తల్లి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ బెంచ్ లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పరస పట్టాభిరామారావు, అర్చకులు కొత్తలంక కైలాసశర్మ ,కార్య నిర్వాహణ అధికారి కొండకింది వేణుగోపాలచార్యులు, జూనియర్ అసిస్టెంట్ మోహన్ చౌహన్, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించండి.

### కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల.

**కారేపల్లి, మే19, ప్రజా జ్యోతి :** వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆదివారం సింగరేణి మండల పార్టీ కార్యాలయంలో విలేకరులతో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండలంలో సుమారు 1343 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని వీరందరూ తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలన్నారు. నేడు ప్రధానంగా సమాజంలో ఉన్న నిరుద్యోగ సమస్యలు శాసనమండలిలో వినిపించేందుకు తీన్మార్ మల్లన్న గెలుపు అనివార్యమన్నారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలతో ఇప్పటికే మండల వ్యాప్తంగా పట్టభద్రులను కలిసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, బృందాల వారీగా పట్టభద్రుల ఓట్లను రాబట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు సురేందర్ మనియార్, భానోత్ హిరాలాల్, అడ్డగోడ ఐలయ్య, కడియాల సుధాకర్, తాజుద్దీన్, ధారావత్ వినోద్ నాయక్, పోలగాని శ్రీనివాసరావు, మేదరి టోనీ, గుగులోతు బీముడు, పాటి నరసయ్య, సట్టు వీరభద్రం, చాంద్ పాషా, గుగులోతు పద్మ, షేక్ షఫీ, ఎండి యాకూబ్ అలీ, గుగులోత్ మంగ్యా నాయక్, మజీద్ పాషా, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మొదటి ప్రాధాన్యత ఓటు బి ఆర్ ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి వేసి గెలిపించాలి

**బి ఆర్ ఎస్ లీగల్ సెల్ జిల్లా నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్**



తిరుమలాయపాలెం, మే 19, ప్రజా జ్యోతి : ఈనెల 27వ తేదీన జరగబోయే నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లీగల్ సెల్ జిల్లా నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ పేర్కొన్నారు ఆదివారం విలేకరుల తో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే తీన్మార్ మల్లన్న కేవలం తన స్వార్థం కోసమే గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేశారే కానీ అదే ప్రశ్నించే గొంతుక మరి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 5 నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీల్లో సరిగ్గా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయకపోయినా ఒక మాట కూడా అనకపోవడం సిగ్గుచేటని అన్నారు తను కేవలం పదవి డబ్బుల కోసమే టిఆర్ఎస్ పార్టీని బదనం చేశారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వగానే వారికి బానిసలా మారారని మల్లన్న తీరు చూస్తే అర్థమవుతుందని అన్నారు అందువల్ల కేవలం చదువుకున్న మేధావులు కి మాత్రమే రాజ్యాంగం ఈ ఓటు హక్కు ను కల్పించింది కాబట్టి పట్టభద్రులు అందరు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకొని బిఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అదేవిధంగా తీన్మార్ మల్లన్నను ఓడించి ఈ ఎన్నిక ద్వారా ఆయనకు బుద్ధి చెప్పాలని పట్టభద్రులను కోరారు.

# రామసహాయం సురేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి.: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాలుగు సార్లు ఎంపీగా,నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామసహాయం సురేందర్‌రెడ్డి ని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ లోని సురేందర్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తుమ్మల నాగేశ్వరరావు వెంట ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామ రెడ్డి, నూకల నరేష్ రెడ్డి, సాధు రమేష్ రెడ్డి ఉన్నారు.



# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

ఎర్రుపాలెం, మే19, ప్రజాజ్యోతి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు కామ్రేడ్ స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి. నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. తెలంగాణ ప్రజల పోరాటం దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో కామ్రేడ్ స్వర్గీయ రామిశెట్టి పుల్లయ్య భవనంలో సుందరయ్య చిత్ర పటానికి సిపిఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పార్టీ నాయకుల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గల సిపిఎం పార్టీ కార్యాలయంలో సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ



పార్లమెంటులో ప్రతిపక్ష నాయకునిగా శాసన సభ్యునిగా చట్ట సభలలో ప్రజా సమస్యల పట్ల లోతైన చర్చ జరిపి చట్ట సభలను వర్గ పోరాటాలకు ఏ రీతిగా ఉపయోగించు కోవాలో చూపిన నాయకులు సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సగుర్తి సంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, దూదిగం బసవయ్య, శ్యామలరావు, సుబ్బారెడ్డి,గొల్ల పూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు

# సోమ్లా నాయక్‌కు మంత్రి తుమ్మల పరామర్శ

ఖమ్మం ప్రతినిధి మే 19 ప్రజాజ్యోతి.: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు బాణోతు సోమ్లా నాయక్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. సోమ్లా నాయక్ శనివారం అనారోగ్యం నికి గురై ఆయన హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హుటాహుటిన ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. తుమ్మల నాగేశ్వరరావు వైద్యులతో మాట్లాడి సోమ్లా నాయక్ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మెరుగైన వైద్య సేవలు అందించాలని తుమ్మల నాగేశ్వరరావు వైద్యులకు సూచించారు. మేము అండగా ఉంటామని సోమ్లా నాయక్ కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు.



# 24 సంవత్సరాల తర్వాత ఆత్మీయ కలయిక



వైరా, మే 19 ( ప్రజా జ్యోతి): జడ్పీఎస్ఎస్ కేజీ సిరిపురం లో 1999- 2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని ఉన్నత విద్య కోసం పలు ప్రాంతాలు వెళ్లిన వారు ఒక్కసారిగా కలుసుకోవాలని ఆలోచన వస్తే ఎలా ఉంటుందో ఆదివారం అదే జరిగింది. పలు వృత్తుల్లో, ఉద్యోగ రీత్యా పలు ప్రాంతాల్లో స్థిరపడి 24 సంవత్సరాల తర్వాత తిరిగి అదే పాఠశాలలో కలుసుకున్న విద్యార్థుల హద్దు లేని ఆనందాలు. ఒక్కటా ఏమిటి అనేకం పంచుకున్నారు. ఎన్నో విషయాలను గుర్తుకు తెచ్చుకున్నారు. నాటి తీపి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. అంతటితో ఆగకుండా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. తమ ఎదుగుదలకు కారణమైన గురువుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఒక్కొక్కరు పలు ప్రాంతాలలో తమ స్థితిగతులను ఒకరికొకరు తెలుపుకున్నారు. ఎన్ని సంవత్సరాలుగా ఒకరికొకరు కలవకుండాఉన్న తమ అందరి కలయిక ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఈ కలయికకు కారణమైన శివ, ఉద్దండు తమ ఆనందాలను పంచుకున్నారు.మంచి చెడు మాట్లాడుకునే ఒక గొప్ప ఆత్మీయ కలయిక అనుభూతులను పంచిందని ఈ సందర్భంగా మిత్రులు ఎస్ కే. సైదులు ,మారిస్ ,లక్ష్మణ్,వెంకటేశ్వరరావు లు అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా తమకు పాఠాలు చెప్పిన సిహెచ్ .శ్రీనివాసరావు ,జగన్మోహనాచార్యులు, బివి శర్మ, ఆర్ రమేష్ లు విద్యార్థుల ఎదుగుదలను చూసి సంతోషిస్తూ మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పావని, శైలజ, అయినాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యా.. నేనున్నానయ్యా

శ్రీనివాస రెడ్డికి విన్నవించగా... మంత్రి వెంటనే స్పందించి నేనున్నా.. అంటూ అభయమిచ్చారు. ఆదివారం రెడ్డిపల్లి లో ప్రజలతో మంత్రి సమావేశమవగా.. అక్కడికి వనజీవి రాగా.. "పెద్దాయనా.. రండి. ఇలా కూర్చోండి. మీ సమస్య ఏమున్నా నే పరిష్కరిస్తా. నువ్వేమీ దిగులు పడకు. అంటూ.. భరోసా( ఇచ్చారు. ఆరోగ్యం ఎలా ఉంది..అంటూ ఆప్యాయంగా పలకరించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో అధికారులు సంతకం చేయాల్సి ఉందని



రామయ్య కుమారుడు కనకయ్య, కోడలు సుధారాణి మంత్రికి వివరించగా.. తప్పక పని చెపిద్దాం, జాప్యం లేకుండా చూద్దాం అని అభయం ఇచ్చారు.

# ప్రజానేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం



**తిరుమలాయపాలెం, మే 19, ప్రజా జ్యోతి :** పేద ప్రజల కోసం తన జీవితాన్నే అంకితం చేసిన ప్రజా నేత, కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ప్రతి ఒక్కరికి ఆదర్శం అని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం లో ఆదివారం తెలంగాణ సాయుధ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్తూపం వద్ద సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఎం సీనియర్ నాయకుడు దొండేటి ఆనందరావు, మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం ఇచ్చి పిల్లలు పుడితే స్వార్థం పెరుగుతుందని పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకున్న గొప్ప నాయకుడని తనకున్న వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన ఘనుడని పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష లీడర్ గా ఉంటూ తన సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి ఎందరికో ఆదర్శంగా నిలిచాడని వారు అన్నారు ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న టైంలో సుందరయ్య ప్రజా సమస్యలపై ఎప్పుడు చర్చించటానికి టైం అడిగిన ఎప్పుడూ సుందరయ్య తో మాట్లాడటానికి టైం ఇచ్చేవారు. తెలంగాణలో వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పంచడంలో వేలాది గ్రామాలను రజాకార్ల నుండి విముక్తి కల్పించిన మహనీయుడని ఆయన కొనియాడారు ఆ రోజుల్లో కుల వివక్ష పోవాలని సహపంక్తి భోజనాలను ప్రోత్సహించేవాడని, బావి నీలను దళితులను ఆ రోజుల్లో తెచ్చుకోనిచ్చేవారు కాదు అయినా తన ఇంటి దగ్గరకు బావిలో నీళ్లను దళితుల బావి నీళ్లు కలిపి ఎందరికో ఆదర్శంగా నిలిచాడని వారు అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఎం సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి, పప్పుల ప్రసాద్, పప్పుల ఉపేందర్, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, రామన బోయిన రవి, రామన బోయిన వెంకటేశ్వర్లు, దొండేటి నిర్మల్ రావు, దొండేటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు గ్రహీతశీలం ప్రసాద్ రావు కి ఘన సన్మానం



**కొణిజర్ల మే 19 ప్రజాజ్యోతి :** తపాలా శాఖలో 42 సంవత్సరాలకు పైగా వివిధ హోదాలలో పనిచేసే అసిస్టెంట్ డైరెక్టర్గా పదవి విరమణ పొందిన శ్రీ శీలం ప్రసాద్ రావు డాక్టరేట్ అవార్డు అందుకొని తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా వారికి జాతీయ అంబేద్కర్ సేవా రత్న ,దళిత రత్నఅవార్డుల గ్రహీత డాక్టర్ జూగుంట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు .తొలుత ప్రసాదరావుకు సాదరంగా స్వాగతం పలికి వారి యొక్క సేవలను కొనియాడి సాల్వాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తపాలా శాఖలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగ రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొంది తద్వారా సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొంటూ ప్రస్తుతం న్యాయవాదిగా మూడు సంవత్సరాల పాటు న్యాయవాది విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుంటూ వివిధ సేవా కార్యక్రమాలలో తమదైన పాత్ర పోషిస్తున్నటువంటి ప్రసాదరావు యొక్క సేవలను ఆయన కొనియాడారు. రానున్న కాలంలో వారి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని వారు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా మరిన్ని ఉన్నతమైనటువంటి అవకాశాలను పొంది సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోరిటైర్డ్ సెక్షన్ సూపర్వైజర్ డివి రమణ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ అగర్వాల్ ప్రముఖ జర్నలిస్టు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభం

**ఖమ్మం ప్రతినిధి మే 19 ప్రజా జ్యోతి :** సిపిఎం ఖానాపురం హవేలీ కమిటీ నూతన కార్యాలయ భవనం "కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ భవన్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఖమ్మం నగరంలో ఘనంగా నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ముందుగా స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం నుండి సుమారు 2000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు మరియు వివిధ అలంకార రూపాలతో భారీ ప్రదర్శనగా రామకృష్ణ భవన్ వరకు చేరుకోవడం జరిగింది. పార్టీ కార్యాలయాన్ని శైలజ టీచర్, తమ్మినేని వీరభద్రం గార్లు ప్రారంభించారు. ప్రారంభ సూచిక జెండాను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభా కార్యక్రమంలో శైలజ టీచర్ మాట్లాడుతూ సమాజంలో దోపిడీ, అసమానతలు, ఆకలి సమస్యలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని, కమ్యూనిస్టులు ఉంటారని, ఈ అసమానతలకు పరిష్కారం కార్మిక వర్గ రాజ్య స్థాపనే అని పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం కేరళ ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, గృహ నిర్మాణం, శిశు మరణాలు, బాలింత మరణాల రేటు తగ్గింపు, 100% అక్షరాస్యత వంటి అనేక కార్యక్రమాలలో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మొట్ట మొదటి 100% అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా కేరళ రాష్ట్రం ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈ స్ఫూర్తితో కమ్యూనిస్టు ప్రభుత్వాల ఏర్పాటుకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యాలయాలు అంటే ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా నిలుస్తున్నాయని తెలిపారు. కరోనా కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదట ముందుకు వచ్చి ప్రజలకు కరోనా వైద్య సహకారాన్ని అందించిన పార్టీ సిపిఎం పార్టీ అన్నారు. ఈ సేవలకు వేదికలుగా సిపిఎం కార్యాలయాలు నిలిచాయని పేర్కొన్నారు. దేశంలో రోజు రోజుకు విస్తరిస్తున్న మతోన్మాద బీజేపీని వెనక్కి కొట్టడం కోసం, దేశ ప్రజాస్వామ్య, లౌకిక విలువలు కాపాడటం కోసం, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసం నిక్కచ్చిగా నిలబడి కొట్లాడేది కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు. సమస్యలు ఉన్నంతవరకు ఎర్రజెండా ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందని పేర్కొన్నారు.



# అభిమాన జల్లులో తడిసే..

**వర్షంలోనూ మంత్రి పొంగులేటి ప్రసంగం, గొడుగు తీసుకొని జనాలతో మమేకం**

ఖమ్మం రూరల్ మే 19 ప్రజా జ్యోతి.: పొంగులేటి శీనన్న అంటే జనాలకు అమిత అభిమానం. ఆయన ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తారు. మాటలోను, ఆచరణలోను వారికి ఇచ్చే ప్రాధాన్యం అలాంటిది మరి. ఆదివారం గూడూరు పాడు లో గ్రామస్తులతో సమావేశానికి రాగా.. చిరుజల్లు మొదలై.. క్రమంగా వాన పెరిగింది. అయినా.. ఆ వర్షంలో తడుస్తూనే మంత్రి పొంగులేటి ప్రసంగించారు. తనకోసం వచ్చి.. ఎదురుచూస్తున్న గ్రామస్తులను నిరుత్సాహపరచకుండా.. వారి అభిమాన జల్లులో తడిసి..మురిశారు. అనంతరం గొడుగు పట్టుకుని.. స్వయంగా జనాల వద్దకు వెళ్లి.. ఆప్యాయంగా పలకరించి, కరచలనాలు చేశారు. మీరు గ్రేట్ శీనన్నా..అంటూ అంతా ఆనందంతో ఉప్పొంగారు.



# ఖమ్మం చేరుకున్న కె కె శైలజ టీచర్....

**ఖమ్మం మే 19 ప్రజాజ్యోతి.:** ఈరోజు సిపిఎం పార్టీ ఖానాపురం హవేలీ కమిటీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేయుచున్న కేరళ రాష్ట్ర మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కేకే శైలజ టీచర్ ఖమ్మం నగరానికి చేరుకున్నారు. వారికి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలు స్వాగతం తెలియజేశారు. స్వాగతం తెలియజేసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, తుమ్మ విష్ణువర్ధన్,ఎస్ నవీన్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎలమంచిలి రవీంద్ర నాథ్, డాక్టర్ నాగమణి, మూడోవ పట్టణ పార్టీ నాయకులు భూక్య శ్రీనివాస్, బండారు యాకయ్య, తుపాకుల లింగయ్య, బండారు వీరబాబు, శీలం వీరబాబు, షేక్ ఇమాం తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయంలో విద్యార్థుల కు కాలేజీ అడ్మిషన్ కొరకు సర్టిఫికెట్. లు వెంటనే ఇవ్వాలి.

**టీ ఎస్ ఎస్ ఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం.**



**ఖమ్మం టౌన్ మే 19 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రం లో అడ్మిషన్స్ జరుగుతున్న సమయం కావున విద్యార్థుల కు సకాలంలో ఆదాయ, కుల ,నివాసా ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం తెలిపారు